క్లుప్తంగా

ఆయిల్ పామ్ పంట సాగుతో లాభాలు



బాల్కొండ: ఆయిల్ పామ్ పంట సాగుతో లాభాలు ఉన్నాయని ఉద్యానవన శాఖ బాల్కొండ డివిజన్ అధికారి రుద్ర వినాయక్ అన్నారు. మంగళవారం మెండోరాలో రైతులకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు కోసం రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను, డ్రిప్పు పరికరాలను అందిస్తుందన్నారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటల పరిశీలన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో సాగవుతున్న మొక్కజొన్న, సోయా పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి హరికృష్ణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మొక్కజొన్నతో పాటు ఇతర పంటల్లో యూరియా అధికంగా వాడడంతో గాలినీరు కాలుష్యం అవుతుందన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించినపుడు 0.4 మిల్లీ లీటర్ల బెంజోయేట్, 0.4 మి.లీ క్లోరాంత్రానిలిప్రోల్‌ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే సోయాబీన్ పంటలో కాండం తొలిచే ఈగ ఆశించినపుడు 0.5 మి.లీ తయోమీతక్సం మందు, లాండా సైహాలోత్రిన్‌ను లీటర్ నీటితో కలుపుకుని పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, రైతులు నితీష్, గౌతం, భోజేందర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



ఆర్మూర్‌టౌన్: దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని స్నేహ దివ్యాంగుల వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో స్నేహ దివ్యాంగుల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

'ఐ లవ్ జెడ్పీహెచ్ఎస్' సెల్ఫీ పాయింట్ ఆవిష్కరణ




బోధన్: సాలూర జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణంలో ఐ లవ్ పీఎంశ్రీ సాలూర జెడ్పీహెచ్ఎస్ సెల్ఫీ పాయింట్‌ను మంగళవారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ఆవిష్కరించారు. ముందుగా పాఠశాల హెచ్ఎం, ఎంఈవో రాజీ మంజూష, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని సూచించారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ



బోధన్ : సాలూర మండలంలోని తగ్గేల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు అందించారు. కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ముమ్మలనేని రాజశేఖర్ పాఠశాలలో 78 మంది విద్యార్థులకు రూ.39 వేల విలువ గల స్కూల్ బ్యాగులు వితరణ చేశారు. మంగళవారం ఈబ్యాగులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. హెచ్ఎం దాసరి ధన్‌రాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వివేక్‌ను కలిసిన బోధన్ నాయకులు



బోధన్: కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం బోధన్ కు చెందిన నాయకులు కలిశారు. కేంద్ర గిడ్డంగుల సంస్థ (సీడబ్ల్యూసీ) ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిమి కోటేశ్వర్‌రావు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఆయన వెంట మస్తా దయానంద్, రాజుపూలే, వికార్ తదితరులున్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్ : మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మంగళవారం బోధన్, బాల్కొండ, ఆర్మూర్, బాన్సువాడ నియోజకవర్గాల్లో వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వైఎస్ సీఎంగా చేసిన సేవలు, పథకాలను అభిమానులు, నాయకులు గుర్తు చేసుకున్నారు. సాలంపాడ్ క్యాంప్ లో వైఎస్సార్ అభిమానులు తూము రవీందర్ రెడ్డి,కోట రమణారెడ్డి,రాజశేఖర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఆవుల బాలకృష్ణా రెడ్డి, సొసైటీ చైర్మన్ గుణపాటి బ్రహ్మరెడ్డి, సాలూర క్యాంప్‌లో ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ,మహేష్ రెడ్డి, రాం సుధాకర్ రెడ్డి, మందర్నా రవి, శ్రీకాంత్ రెడ్డి, అల్లె రమేష్, గడ్డం రమేష్, ఆచన్ పల్లిలో తాలుకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబిరెడ్డి, రెడ్డి సంఘం ఆచన్ పల్లి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు రామకృష్ణా రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మోహినోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



సాలూర క్యాంప్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



బోధన్‌లోని ఆచన్‌పల్లి వద్ద..



డొంకేశ్వర్‌లో..



మెండోరా మండల కేంద్రంలో..



ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో..



వర్ని మండల కేంద్రంలో..



రుద్రూర్‌లో..



ఆలూర్‌లో..



అంకాపూర్‌లో..



నాళేశ్వర్‌లో..



వేల్పూర్‌లో..



కమ్మర్‌పల్లిలో..



నందిపేటలో..



మోర్తాడ్‌లో..



ఆర్మూర్ మార్కెట్ యార్డులో..

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు

మోర్తాడ్: వర్షాకాలం సీజన్‌లో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదని భీమ్‌గల్ మండల ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. బాబానగర్ హాబిటేషన్‌లోని తాళ్లకుంటలో ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, మండల వైద్యాధికారి అజయ్, మిషన్ భగీరథ ఏఈ అమూల్య, ఎంపీవో శివచరణ్, ఏపీవో నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



తాళ్లకుంటలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్‌రావు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్‌టౌన్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. 100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యాక్రమంలో భాగంగా పట్టణంలోని 8వ, 21వ వార్డులలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగుల వాడకం నిషేధించాలన్నారు. కార్యాక్రమంలో పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, ఇన్‌చార్జి శానిటరి ఎస్సై సురేష్, జవాన్లు, మెప్మా ఆర్పీలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళాశక్తి సంబురాలను ఘనంగా నిర్వహించాలి

బాల్కొండ/వర్ని/కమ్మర్‌పల్లి/రుద్రూర్/మాక్లూర్/నవీపేట/బోధన్ : ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ప్రతి మహిళను భాగస్వామ్యం చేయాలని జిల్లా డీపీఎం రాజేశ్వర్ అన్నారు. ఈ నెల 6 నుంచి 18 వరకు సంబురాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందిరా మహిళ శక్తి సంబురాలను ఘనంగా నిర్వహించాలన్నారు. బాల్కొండలో నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి సంబురాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో గౌస్‌మొహినొద్దీన్ పాల్గొని మాట్లాడారు. కమ్మర్‌పల్లి ఐకేపీ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాల ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ పాలెపు నరసయ్య హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు వడ్డీ రాయితీ సైతం మంజూరు చేస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, మహిళా సమాఖ్యల చేత పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా యూనిఫాంల తయారీ పాఠశాల మరమ్మతుల వంటి కార్యక్రమాలను సైతం చేపడుతుందని వివరించారు.చందూర్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల సమాఖ్య ప్రత్యేక సమావేశంలో మహిళా శక్తి ప్రాజెక్టు అధికారి కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కోటగిరి, రుద్రూర్ మండల కేంద్రాల్లో నిర్వహించిన మండల మహిళ సమాఖ్యల ప్రత్యేక సమావేశంలో ఐకేపీ ఎంపీఎంలు బస్వంత్, భాస్కర్ పాల్గొని మాట్లాడారు.మాక్లూర్ ఇందిరా మహిళా శక్తి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఏపీఎం అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎడపల్లిలో మండల స్థాయి గ్రామ మహిళా సమాఖ్య ప్రతినిధులు, వీఏవోలతో సమావేశంలో ఏపీఎం కే. గంగారాం పాల్గొని మాట్లాడారు.నవీపేట మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మహిళా శక్తి సంబురాలను ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాల విధులపై ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, సీసీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండలో మాట్లాడుతున్న డీపీఎం రాజేశ్వర్

ప్రారంభానికి నోచుకోని కేజీబీవీ భవనం

- ముప్కాల్‌లో ఇప్పటికీ అద్దె భవనంలో..
- భవనాన్ని అప్పగించని కాంట్రాక్టర్

బాల్కొండ: ముప్కాల్ మండలకేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల అద్దెభవనంలో కొనసాగుతోంది. పాఠశాలలో 260 మంది విద్యార్థులు ఉన్నారు. కనీస వసతులు లేని అద్దె భవనంలో విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. ఒక తరగతిని చెట్ల కిందనే నిర్వహిస్తున్నారు.నూతన పాఠశాల భవన నిర్మాణం పూర్తయి రెండు నెలలు గడిచినా ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని సదరు కాంట్రాక్టర్ భవనాన్ని అప్పగించలేదు. కాగా, ముప్కాల్‌లో పల్లెదవాఖానా ప్రారంభోత్సవానికి బుధవారం అధికారులు షెడ్యూల్ ఖరారు చేయగా, పాఠశాల భవనం ప్రారంభించేలా అధికారులు చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ముప్కాల్‌లో పూర్తయిన కేజీబీవీ భవనం

ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా రవికుమార్

బోధన్ : జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి రవికుమార్ ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా నియమాకమయ్యారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఎంఈవో శివలింగ్ గాలప్ప, ఎంపీవో మన్మోహన్ శాస్త్రీ, ఎంపీడీవో కార్యాలయ అధికారులు రవికుమార్‌ను స్వాగతించి సన్మానించారు.



ఆధ్యాత్మికం..

కొండాపూర్‌లో బోనాల పండుగ



రుద్రూర్: మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం బోనాల పండుగ జరుపుకున్నారు. ఊరేగింపుగా వెళ్లి మత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో గ్రామ దేవతల పండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏడాది గ్రామ దేవలత పండగ నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

సాయిబాబా ఆలయంలో రేపు గురుపూజ

బోధన్: ఆషాఢ పూర్ణిమను పురస్కరించుకుని గురువారం పట్టణ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు పూజోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ కులర్ణి మంగళవారం తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు అనంతరం హారతి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

వేల్పూర్‌లో రేణుకా ఎల్లమ్మకు బోనాలు



వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రంలో మంగళవారం గౌడ కులస్తులు రేణుకా ఎల్లమ్మకు బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని మంగళహారతులు, డప్పు చప్పుళ్లతో స్థానిక రామాలయం నుంచి రేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆధ్యాత్మిక యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- ముందస్తు బుకింగ్ ప్రారంభం
- భక్తులకు అనుకూలమైన ఏర్పాట్లు

ఆర్మూర్‌టౌన్: ఆధ్యాత్మిక యాత్రల కోసం ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆర్మూర్ డిపో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. దీంతో పాటు పండుగల సమయంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తుంది. మహాశివరాత్రి పర్వదినాన వేములవాడ, ధర్మపురి, లింబాద్రిగుట్ట ఇలా జాతరలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. ఇతర విహార యాత్రలకు, వివాహ వేడుకలకు, తీర్థయాత్రలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం అద్దె ప్రతిపాదన బస్సులను కేటాయిస్తుంది. ఆర్టీసీ అధికారులు నిర్దేశించిన ధర చెల్లిస్తే సరిపోతుంది. ఈ తీర్థయాత్రలకు అడ్వాన్స్ బుకింగ్ సౌకర్యం తోపాటు బస్టాండ్‌లో రిజర్వేషన్ కౌంటర్ సదుపాయం ఉంది. వివరాల కోసం ఆర్టీసీ డిపోను సంప్రదించాలి.

ఈనెలలో తీర్థయాత్రలకు బస్సుల వివరాలు..

- ఈనెల 8న ఆర్మూర్ నుంచి బస్సు బయలుదేరింది. ఇది కాణిపాకం, వేలూర్, అరుణాచలం, జోగులాంబ ఆలయాలను దర్శించుకొని తిరిగి 11న ఆర్మూర్ చేరుకుటుంది. ఒక్కరికి టికెట్ ధర రూ. 5100 ఉంది.
- ఈనెల 15న ఆర్మూర్ నుంచి బయలుదేరి భద్రాచలం, సమ్మక్క–సారలమ్మ, రామప్ప, వేయిస్తంభాలగుడి, భద్రకాళీ అమ్మవారి దర్శించుకొని తిరిగి 17న ఆర్మూర్ డిపోకు చేరుకుంటుంది. పెద్దలకు రూ. 1900 టికెట్ ఉంది.
- ఈనెల 21న ఆర్మూర్ నుంచి బయలుదేరి పండరీపురం విఠలేశ్వరుని, తుల్జాపూర్ భవానిమాత, సోలాపూర్ సిద్ధివినాయకుని దర్శించుకొని తిరిగి 23న చేరుకుంటుంది. పెద్దలకు రూ. 2400 టికెట్ ఉంది.



బోధన్ బస్టాండ్‌లో అరుణాచలం స్పెషల్ బస్సును ప్రారంభిస్తున్న డీఎం విశ్వనాథ్

> **సేవలను యాత్రికులు వినియోగించుకోవాలి**
>
> సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ మారుపేరు. అలాంటి ఆర్టీసీలో ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు క్షేమంగా వెళ్లవచ్చు. వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించే వారి కోసం ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నాం. ఆర్టీసీ సేవలను యాత్రికులు సద్వినియోగంకోవాలి. – రవికుమార్, డిపో మేనేజర్, ఆర్మూర్

బోధన్ నుంచి అరుణాచలం స్పెషల్ బస్సు ప్రారంభం

బోధన్: బోధన్ డిపో నుంచి అరుణాచలం పుణ్యక్షేత్రానికి స్పెషల్ టూర్ ప్యాకేజీ సూపర్ లగ్జరీ బస్సును మంగళవారం బస్టాండ్‌లో డీఎం విశ్వనాథ్ ప్రారంభించారు. ఇక్కడి నుంచి కాణిపాకం, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, జోగులాంబ ఆలయాలను దర్శించుకొని తిరిగి ఈనెల 11న బోధన్‌కు చేరుకుంటుదని డీఎం తెలిపారు.డిపో అసిస్టెంట్ మేనేజర్ బన్సీలాల్,ఎంఎఫ్ శ్రవణ్, ఉద్యోగులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎంపీడీవోగా బీ శివాజీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట గ్రామీణాభివృద్ధి శాఖలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బీ. శివాజీని ఉన్నతాధికారులు ఆర్మూర్ ఎంపీడీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మెండోరా ఎంపీడీవోగా కొండలక్ష్మణ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన ఎంపీడీవో వనజ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎంపీడీవోలకు ఎంపీవోలు, కార్యాలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన



బాల్కొండ : ముప్కాల్‌లో పీహెచ్‌సీ భవన నిర్మాణం కోసం మంగళవారం డీఎంహెచ్‌వో రాజశ్రీ స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్తులు రెండు చోట్ల స్థలాన్ని చూపించారు. రెండు స్థలాల్లో ఒక స్థలం నిర్ణయించుటకు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వైద్యాధికారి రాకేశ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రామ పోలీస్ ఆఫీసర్ల నియామకం

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామ పోలీస్ ఆఫీసర్‌లను నియమించినట్లు ఎస్సై వినయ్ మంగళవారం తెలిపారు. గ్రామాలలోని సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పోలీస్ ఆఫీసర్‌లు అందుబాటులో ఉంటారని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నందిపేట్ : మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. అయిలాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి రజితకు రూ.35 వేలు, ఎర్రటి మురళి రూ.17వేలు చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఏలేటి రాజు, మీసాల లక్ష్మినారాయణ, దమ్మాయి శ్రీను, ప్రశాంత్, గంగాధర్, మన్నె సాగర్ వీడీసీ సభ్యులు అందజేశారు.

సంక్షిప్తం

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



తాడ్‌బిలోలిలో అవగాహన కల్పిస్తున్న బోధన్ ఏసీపీ

రెంజల్(బోధన్): మద్యం సేవించి వాహనాలు నడపొద్దని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో మంగళవారం స్థానికులతో సమావేశమై అవగాహన కల్పించారు. వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్‌లు మాట్లాడుతు వాహనాలు నడపొద్దన్నారు. అంతకు ముందు వీరన్నగుట్ట హైస్కూల్‌లో ఎస్సై చంద్రమోహన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై గంగాప్రసాద్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి : తొమ్మిది మంది అరెస్టు

రుద్రూర్: పోతంగల్ మండలం కల్లూర్ గ్రామశివారులోని దాబాలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై సునీల్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాబాపై దాడి చేసి వీరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 26,620 నగదు, 4 ద్విచక్రవాహనాలు, ఏడుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

- అత్త, మామ, భర్త, మరిదిలపై కేసు

రుద్రూర్: వివాహితను అదనపు కట్నం కోసం వేధించిన అత్త, మామ,భర్త, మరిదిలపై కేసు నమోదు చేసినట్లు కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 15 ఏళ్ల క్రితం పోతంగల్ మండలం కల్లూర్ గ్రామానికి చెందిన విజయ భారతికి బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన వీరేశంతో వివాహం జరిగింది. ఇటీవల వీరేశం కుటుంబ సభ్యులు రూ. రెండు లక్షల అదనపు కట్నం తెమ్మని విజయభారతిని వేధించి ఇంట్లో నుంచి వెళ్లగొట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒకరికి రెండు రోజుల జైలు

వర్ని: మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి బోధన్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మహేశ్ మంగళవారం తెలిపారు. మండలంలోని తగిలేపల్లి గ్రామానికి చెందిన గోపాల్ శంకర్ రెండు రోజుల క్రితం మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడని పేర్కొన్నారు. బోధన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

డంపింగ్ యార్డులో చోరీ

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్‌లో గల మున్సిపల్ డంపింగ్ యార్డులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు డంపింగ్ యార్డులో చొరబడి సుమారు రూ. 20వేల విలువ గల ఎలక్ట్రిక్ వేయింగ్ యంత్రంతోపాటు ఇనుప సామగ్రిని చోరీ చేశారు. ఈ విషయమై డీఆర్‌ఎస్ సెంటర్ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.